
వివిధ రూపాల్లో బతుకమ్మలు


ఖమ్మంరాపర్తినగర్-2లోని గాయత్రి కాలనీలో..


ఖమ్మంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు


దానవాయిగూడెం గణేశ్‌నగర్ కాలనీలో భారీ బతుకమ్మల వద్ద మహిళలు


ఖమ్మంగాంధీచౌక్: బైపాస్ రోడ్డు విజయనగర్ కాలనీ వేదికలో పాల్గొన్న మహిళలు


ఖమ్మం: బతుకమ్మ ఆడేందుకు వచ్చిన మహిళలకు తాగునీరు అందిస్తున్న కార్పొరేటర్ మాటేటి

ఖమ్మంఅర్బన్: ప్రశాంతినగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హోరెత్తిన

సద్దుల సంబరం

పోయి రావమ్మా.. మళ్లీ రావమ్మా అంటూ ఘనంగా వీడ్కోలు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా గురువారం బతుకమ్మ వీడ్కోలు సంబరాలు హోరెత్తాయి. ఎక్కడ చూసిన పూల పండుగ సంబరాలే కనిపించాయి. ఇళ్లల్లో గౌరమ్మకు పూజలు చేసి బతుకమ్మలను పేర్చి జలాశయాలు వెంట, దేవాలయాలు, ఆట స్థలాల్లో వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో మహిళలు, యువతులు, చిన్నారులు అలరించారు. జలాశయాల్లో బతుకమ్మలను వదులుతూ పోయి రావమ్మా.. మళ్లీ రావమ్మా.. అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. – సాక్షి నెట్‌వర్క్


మున్నేరులో నిమజ్జనమైన బతుకమ్మలు


మున్నేరు వద్దకు బతుకమ్మలను తీసుకొస్తున్న మహిళలు


ఖమ్మం: విజయనగర్ కాలనీలో బతుకమ్మలకు పూజలు చేస్తున్న యువతులు


ఖమ్మంరాపర్తినగర్ - 2లో బతుకమ్మల వద్ద మహిళలు, యువతులు


తిరుమలాయపాలెం: పాతర్లపాడులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఖమ్మంగాంధీచౌక్: గుట్టలబజార్ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో..


నేలకొండపల్లి: బైరవునిపల్లిలో బతుకమ్మకు పూజలు చేస్తున్న దృశ్యం


తిరుమలాయపాలెం: హస్నాబాద్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలు


మున్నేరు వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఏసీపీ రమణమూర్తి, త్రీటౌన్ సీఐ

దుర్గాదేవిగా అమ్మవారు

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన గురువారం శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈనేపథ్యాన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షినెట్‌వర్క్


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీదుర్గాదేవి అలంకరణలో అమ్మవారు


కామేపల్లి: పండితాపురంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య


రఘునాథపాలెం: వీవీపాలెంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


ఖమ్మం మామిళ్లగూడెం: లక్ష్మీనర్సింహస్వామి గుట్ట వద్ద అన్నదానం


ఖమ్మంమయూరిసెంటర్: రామన్నపేటలో శ్రీగణేశ్ యూత్ కమిటీ ఆధ్వర్యాన..

అయ్యప్ప అన్నదాన మండపానికి భూమిపూజ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని ముస్తాఫనగర్ పెట్రోల్ బంక్ వద్ద శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన అన్నదాన మండపానికి గురువారం భూమి పూజ చేశారు. నవంబర్ 2 నుంచి డిసెంబర్ 12 వరకు 41 రోజులు దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, భవానీలకు, మాల ధరించిన స్వాములకు నిత్యం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పూజారి, గురుస్వామి పాకత్తిల్లం నారాయణన్ నంబూద్రి ప్రారంభించగా.. ట్రస్టు చైర్మన్ చిర్రా రవి, పుల్లంరాజు, మల్లిఖార్జున్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న నారాయణ నంబూద్రి

క్లుప్తంగా

సాయి మందిరానికి వెండి కలశం, చెంబు వితరణ


వెండి కలశం, చెంబు అందిస్తున్న దాతలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ మధురానగర్‌లో గల శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు సాయినాథ బాబా మందిరానికి వెండి కలశం, చెంబును భీమనాదుల అశోక్‌రెడ్డి, హరిణి దంపతులు గురువారం రాత్రి వితరణ చేశారు. మందిర కమిటీ అధ్యక్షుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణంకు వాటిని మందిరంలో అందించారు. దాత కుటుంబసభ్యులు హైమీ మనస్వి, అదిరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దాస్పత్రిలో అన్నదానం


అన్నదానం చేస్తున్న ప్రిన్సిపాల్

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజేశ్వరరావు తన భార్య స్వర్ణలత జ్ఞాపకార్థం ఆస్పత్రికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ఓడీ బాబు రత్నాకర్, నందగిరి శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

ఖమ్మంఅర్బన్: నగరంలోని శ్రీనగర్‌కాలనీ 7వ లైన్‌కు చెందిన కంభంపాటి వంశీకృష్ణ(45) అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి కుమారులు లేకపోవడంతో తన కుమార్తెతో తలకొరివి పెట్టించారు. మృతుడికి భార్య బ్రాహ్మణి ఉన్నారు. అన్నం ఫౌండేషన్ సంస్థలో కొన్నేళ్ల పాటు వంశీకృష్ణ పని చేయడంతో ఆయన అంత్యక్రియల్లో ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించడంలో విఫలం

ఖమ్మం మామిళ్లగూడెం: ఆకేరు, మున్నేరు వరద తాకిడికి నష్టపోయిన బాధితులకు నష్ట పరిహారం ఇప్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్జేసీ కృష్ణ, నూనే శశిధర్ అన్నారు. సీపీఎం త్రీటౌన్ కమిటీ ఆధ్వర్యాన గురువారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా ప్రజలు కాంగ్రెస్‌పై ఎంతో నమ్మకంతో గెలిపిస్తే వారిని పట్టించుకునే స్థితిలో జిల్లా మంత్రులు లేరన్నారు. ఈ నెల 16 ఎమ్మార్వో కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వై.విక్రం, యర్రా శ్రీనివాసరావు, వీరభద్రం, వెంకటరావు, ఉపేందర్, తోట ఉపేందర్, ప్రసన్న, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, వజినేపల్లి శ్రీనివాసరావు, బాబు, హనుమంతరావు, అమీనా, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

నారాయణ ద్వితీయ వర్ధంతి సభ

ఖమ్మం సహకారనగర్: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు నాగటి నారాయణ ద్వితీయ వర్ధంతి సభ గురువారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సభకు యూనియన్ సీనియర్ నాయకుడు జియావుద్దీన్ హాజరై మాట్లాడుతూ.. ఉపాధ్యాయ రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా ఉండి పదమూడేళ్ల పాటు పోరాడారని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు, నాయకులు వల్లంకొండ రాంబాబు, నరసింహారావు, రాందాస్, గోపీచంద్, స్వామి, షేక్.రంజాన్, షరీఫ్, మహేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న జియావుద్దీన్, తదితరులు

అవనిగడ్డ కోచింగ్ సెంటర్ అభ్యర్థి ప్రతిభ


సీఎం చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న నాగమణి

ఖమ్మం సహకారనగర్: డీఎస్సీ–2024 కోసం అవనిగడ్డ కోచింగ్ సెంటర్ ఖమ్మం బ్రాంచ్‌లో శిక్షణ తీసుకున్న మంచికంటి నాగమణి ఉపాధ్యాయురాలిగా ఎంపికైందని డైరెక్టర్ కేశమోని చంద్రశేఖర్ తెలిపారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ఆమెకు నియామకపత్రం అందించారని పేర్కొన్నారు. హైదరాబాద్, నల్లగొండల్లో ఇరవై ఏళ్లుగా టెట్, డీఎస్సీ శిక్షణ ఇస్తుండగా, ఖమ్మంలోని మూడో బ్రాంచ్‌లో మొదటి బ్యాచ్‌లోనే పలువురు ఉద్యోగాలు సాధించారని ఓ ప్రకటనలో తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయిలో ఈనెల 4న కొత్తపల్లి సత్యం, కొత్తపల్లి ఉపేంద్ర ఇళ్లలో చోరీ చేసిన దామర్ల గణేష్‌ను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. గ్రామానికే చెందిన అతని నుంచి 15 తులాల వెండి ఆభరణాలు, రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

రతన్ టాటాకు నివాళి


రఘునాథపాలెం: ఈర్లపుడిలో నివాళులర్పిస్తున్న యూత్ సభ్యులు

ఖమ్మంలీగల్/ రఘునాథపాలెం: పారిశ్రామిక దిగ్గజం, పద్మ విభూషణ్, పద్మభూషణ్ రతన్ టాటా అకాల మృతి తీరనిలోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈనేపథ్యాన ఖమ్మంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర అధ్యక్షుడు పోట్ల మాధవరావు, జిల్లా యూనిట్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు ఒక ప్రకటనలో సంతాపం తెలుపగా.. రఘునాథపాలెం మండలం ఈర్లపుడి యూత్ సభ్యులు రతన్ టాటా ఫ్లెక్సీకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉత్పత్తిలో మన్నిక.. ప్రజలలో విశ్వాసం అనే అంశంతో ముందుకెళ్లి తనకు వచ్చిన లాభాల్లో 60% పేద పజల అభ్యున్నతికి ఖర్చు చేసిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని, ఆయన సేవలను కొనియాడారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ఖమ్మంఅర్బన్: నగరంలోని కొత్తగూడెంకు చెందిన ఎం.ఉపేందర్ అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై ఖమ్మంఅర్బన్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం .. ఉపేందర్ గత నెల 17న మధ్యాహ్న సమయాన హైదరాబాద్‌కు వెళ్తున్న అని చెప్పి వెళ్లాడు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో ఎక్కడ వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

12న రైతుల సదస్సు

రఘునాథపాలెం: అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఈనెల 12న పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయిల్‌పామ్ రైతుల సదస్సు జరగనుందని రఘునాథపాలెం సొసైటీ అధ్యక్షుడు తాతా రఘురాం తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు మెళకువలు వివరించడంతో కొత్త వారికి అవగాహన కల్పించేలా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు మండలం నుంచి రైతులు తరలిరావాలని కోరారు. ప్రతీ గ్రామం నుంచి పది మంది చొప్పున రైతులను తీసుకెళ్లేలా గోద్రెజ్ కంపెనీ తరఫున వాహనాలను సమకూరుస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘం నాయకులు కొంటిముక్కల నాగేశ్వరరావు, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, వాంకుడోత్ దీప్లానాయక్, చెరుకూరి పూర్ణచంద్రరావు, బోయిన వెంకట నర్సయ్య, మంగీలాల్, రాము, సుధాకర్, నరేష్, ఆరిఫ్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత


నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దృశ్యం

ఖమ్మంవన్‌టౌన్: వరద బాధితులకు మంత్రి తుమ్మల చొరవతో హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసీయా) సహకారంతో గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్రం బాలగంగాధర తిలక్ నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాగ్నిజెంట్ ఇండియా ఫౌండేషన్, ఇతర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పువ్వాడ పరామర్శ..


నూకల నరేష్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/రఘునాథపాలెం: ఖమ్మం నగరంలో పర్యటించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు. శ్రీనివాసనగర్‌లో మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు భార్య ఇందిర అనారోగ్యంతో చికిత్స పొందగా.. ఆమెను పరామర్శించారు. అలాగే ప్రకాశ్‌నగర్‌లో దడాల పాండురంగా, సరితా క్లినిక్ సెంటర్‌లో పగడాల లక్ష్మయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు బచ్చు విజయ్‌కుమార్, దడాల రఘు, పాలడుగు పాపారావు, ఎర్ర అప్పారావు, పత్తిపాక రమేష్, కయూమ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహబూబాబాద్ జిల్లా పురుషోత్తమగూడెంలోని సీనియర్ నాయకుడు నూకల నరేష్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో నూతన దంపతులను ఆశీర్వదించారు. వీవీపాలెంకు చెందిన మాజీ ఆత్మ డైరెక్టర్ కీమానాయక్ తండ్రి చందా ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పువ్వాడ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్త రవి, మాజీ ఆత్మ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

రాయల, దుర్గాప్రసాద్..

నేలకొండపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లు పర్యటించి గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు. ఈనేపథ్యాన మంగ్రాజుపల్లిలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నెల్లూరి భద్రయ్యను కలిసి పరామర్శించారు. అలాగే కోరట్లగూడెం, ఆరెగూడెంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్ర పటాలకు నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు నాగరాజు, వేణు, అంజిని, నాగరాజు, జగన్ పాల్గొన్నారు.

టీడీ జేఏసీ నాయకులు..

మండలంలోని అప్పలనరసింహాపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగులు గోపిరాజ్, రాములను గురువారం తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పరామర్శించి పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు గడిపూడి భాస్కర్‌రావు, ఎర్రం రామారావు, బాలయ్య, డేగల వేణు, బ్రహ్మం, పేరాల స్వామి, పిల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.